కురుపాం గురుకులాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తాం

మన్యం జిల్లా ఇంఛార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాఠశాల వాతావరణం కానరావడం లేదని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఓ మోడల్ గురుకుల పాఠశాలగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మన్యం జిల్లా ఇన్చార్జి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి లు వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, దత్తి లక్ష్మణరావుతో కలిసి పాఠశాల సిబ్బంది, వైద్య, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులుతో సమీక్ష నిర్వహించారు. పాఠశాల లో సమస్యలు, ఇతర ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అసంపూర్ణ నిర్మాణంగా ఉన్న నాబార్డు అధనపు భవనాలు, ఈఐ నిధులతో నిర్మాణం ప్రారంభించీ విడిచి పెట్టిన ఇంటర్మీ డియట్ తరగతులు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఇన్చార్జి మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో వసతి, డార్మిటరీ, సీసీ కాలువలు, మరుగుదొడ్లు కొరత, సీసీ రహదారిలు, అసంతృప్తిగా నిలిచిన నిర్మణాలు గుర్తించామని తెలిపారు. తక్షణమే ఆర్ఓప్లాంట్, అధనపు మరుగుదొడ్లు మంజూరు చేయడం జరిగిందని, తాత్కాలిక కాలువల ఏర్పాట్లు, పాఠశాల ప్రాంగణంలో యంత్రాలు తో చదును చేయటం , సిసి కాలువలు, రోడ్డు నిర్మాణంనకు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ద్వారా పనులు చేపట్టాలని ఆదేశించారు.

ప్రత్యేక వైద్య బృందం అధ్యయనానికి ఏర్పాటు

ఇద్దరు విద్యార్థులు మృతి, 130 మందికి ఏకకాలంలో పచ్చ కామెర్లు వ్యాపించడానికి గల కారణాలు అధ్యయనం చేసేందుకు ప్రత్యేక వైద్య బృందానికి రాష్ట్ర ప్రభుత్వం భాధ్యతను అప్పగించిందని, ఇలాంటి సంఘటనలు మరో పాఠశాలలో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవటానికి అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని చోట్లా విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టు చేస్తున్నట్లు తెలిపారు.

కురుపాం గురుకులాన్ని ఓ మోడల్ గురుకులంగా అభివృద్ధి చేస్తాం:

ఇక్కడ కనీసం పాఠశాల వాతావరణం లేదు. సంపూర్ణ వసతులు అభివృద్ధి పనులు చేసి రాష్ట్రంలో ఓ మోడల్ గురుకులంగా తీర్చి దిద్దుతాం అని అన్నారు. అర్ధాంతరంగా నిలిచి పోయిన నాబార్డు అధనపు భవనాలు, ఇంట ర్మీడియట్ భవనాలు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలువలు, సిసి రోడ్లు , మరుగుదొడ్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ డిఈఈ చాణక్య ను ఆదేశించారు.

అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది :

పార్వతీ పురం జిల్లా ఆసుపత్రిలో, కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న 130మంది విద్యార్థులు ఆరోగ్యం నిలకడగా ఉందని ,మెరుగైన వైద్య సేవలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందుతున్నాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గిరిజన సంక్షేమ డిడి కృష్ణవేణి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, డిఎస్పీ రాంబాబు , తహాశీల్దార్ జయ, ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఎఎంసి చైర్మన్ కె.కళావతి, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా డొంకాడ రామకృష్ణ, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు మృత్య ఘోష ప్రభుత్వానికి పట్టదా!

మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి

విశాలాంధ్ర - కొయ్యూరు : గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్న ప్రభుత్వానికి పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు మాజీ ఎంపీ జి మాధవి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కురుపాం గురుకుల పాఠశాలలో ఆరు రోజులు వ్యాధిలో ఇద్దరి బాలికలు జ్వరంతో మరణించడం అలాగే మరో 85 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురికావడం జరిగిందని వీరిలో 31 మంది విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పటల్లో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని తెలియజేశారు. గత సంవత్సరం జూలై నుండి ఇప్పటివరకు 11 మంది గిరిజన విద్యార్థులు మృత్యువాత పడ్డారని తెలిపారు. వీటన్నిటికీ మూల కారణం ప్రాథమిక సదుపాయాలు కల్పించకపోవడమేనని అదే గత ప్రభుత్వంలో విద్యార్థులకు శుద్ధి చేసిన త్రాగునీటిని అందించడానికి ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ లో ఇప్పుడు పనికిరాని దుస్థితిలో దర్శనమిస్తున్నాయని విమర్శించారు వీటి ఫలితంగా విద్యార్థులు వర్షపు నీటితో కలిసిన కలుషితమైన బోరు నీటిని తాగాల్సి వస్తుందని వాపోయారు పాఠశాలలో పారిశుద్ధ్యం పోషకాహారం వైద్య సిబ్బంది లేకపోవడం వల్లే విద్యార్థుల జీవితాలు ప్రమాద స్థాయిలో పడ్డాయని తెలిపారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగి తీవ్ర భావోద్వేగంతో అధికారులను అడ్డగించి సమాధానం అడిగిన ప్రభుత్వ మౌనం వహిస్తుందని అన్నారు ఐటిడిఏ పాఠశాలలో 90% పైగా సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేదని తెలిపారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా భారీ వ్యయాలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లు ఇప్పుడు నిర్లక్ష్యం కారణంగా పనిచేయని స్థితిలో ఉండడంతో విద్యార్థులు తరచు అనేకరకాల వ్యాధులకు బలవుతున్నారని గుర్తు చేస్తారు.గిరిజన విద్యార్థులు ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి చులకనగా ఉందని అన్నారు. గిరిజన విద్యార్థులు పిట్టల రాలిపోతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ ఈ సమస్యపై స్పందించక పోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గిరిజన విద్యార్థులు ప్రాణాలు పోకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివాసి హక్కుల పరిరక్షణకై శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర - సీతంపేట : మండలం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ, మరియు నిరుద్యోగ యువత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆధ్వర్యంలో సోమవారం సంత మార్కెట్ నుండి ఐటిడిఏ వరకు ఆదివాసీలకు కల్పించబడిన హక్కుల పరిరక్షణకై పెద్ద ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించటం జరిగినది.ఈ సందర్భంగా ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ 2025లో ప్రభుత్వం ఆదివాసీ నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిందని, గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగులను 5వ షెడ్యూల్, ఐటిడిఏ బై లా మరియు గురుకుల ఐటీడిఏ బై లా ప్రకారం డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి అని తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని ప్రమోషన్లు మరియు బదిలీలు 5వ షెడ్యూల్ ప్రకారం మరియు గురుకుల నియమావళి ప్రకారం చేపట్టాలి. సీతంపేట ఐటిడిఏ ను సీతంపేట లోని కొనసాగించాలి. షెడ్యూల్ ప్రాంతంలో 100% ఉద్యోగ కల్పనపై వర్క్ షాప్ ఏర్పాటు చేయాలి. 5వ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసీ చట్టాలు అమలు చెయ్యాలి, పేసా యాక్ట్, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి, ప్రతి మండల కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ఐటీడీఏ ల ద్వారా గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు, ఉపాధి అవకాశాలు పూర్తిస్థాయిలో కల్పించాలని డిమాండ్ చేశారు. సీతంపేట ఐటిడిఏ కు రెగ్యులర్ ఐటీడీఏ పీఓను నియమించాలని నినాదాలు చేశారు. ఆదివాసి సమస్యలపై వినతి పత్రం తీసుకోవడానికి పిఓ అందుబాటులో లేకపోవడంతో, ఏపీవో చిన్నబాబు నిరసన ర్యాలీ వద్దకు వచ్చినప్పటికీ ఆదివాసి సంఘాలు ఆగ్రహానికి గురై తక్షణమే పిఓ తమ వద్దకు రావాలని నినాదాలు చేశారు. ఏపీవో పోలీస్ అధికారులు ఐటిడిఏ పిఓ సాయంత్రానికి చేరుకుంటారని, మీలో కొంతమంది పీవో వచ్చిన వెంటనే కలవాలని చెప్పటంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు హిమరక రామస్వామి, ప్రధాన కార్యదర్శి సవర చిరంజీవిలు, కార్యదర్శులు బిడ్డిక రామ్మోహన్ రావు బిడ్డిక ఉమామహేశ్వరరావు, కొండగొర్రి భాస్కరరావు, బిడ్డిక. దమయంతి నాయుడు, నిమ్మక. కాంతారావు, హెచ్.మోహన్, లక్ష్మణరావు, అనేక సంఘాల గిరిజన నాయకులు, నిరుద్యోగ యువత పాల్గున్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ వై.అమ్మనరావు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

మృతులు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర - కురుపాం : ఇటీవల స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కు చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థుల కుటుంబ సభ్యులను వారి గృహాలకు వెళ్లి మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి సోమవారం సాయంత్రం పరామర్శించారు. ఈసందర్భంగా తల్లి తండ్రులతో మాట్లాడుతూ పిల్లలు పువ్వుల అంజలి, తోయక కల్పన పడిన ఇబ్బందులు తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఒక్కొక్క కుటుంబానికి 2లక్షల చొప్పున ఎక్స్ గ్రేసియా ను ప్రకటించిన మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి త్వరలో వైసిపి పెద్దలు వచ్చి చెక్‌ను బాధితులకు అందజేస్తామని తెలిపారు.

విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వండి

విశాలాంధ్ర - కురుపాం : గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు కు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్య జోస్పిన్ ఆదేశించారు. సోమవారం స్థానిక బాలికల గురుకులంలో విద్యార్థులు తీవ్ర అస్వస్థత, ఇద్దరు విద్యార్థులు మరణంపై స్పందించిన న్యాయ మూర్తి పాఠశాల ను వేదిస్తున్న అసౌకర్యాలు పరిశీలించారు. వివరాలు ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ని అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు అందరికీ నాణ్యమైన పౌష్టి కాహారం అందించాలని, విద్యార్థులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చట్టవ్యతిరేకమైన చర్య అన్నారు. న్యాయ వాది బి.చంద్ర మౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలలో 120 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - కురుపాం : ఇటీవల గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు ఏకకాలంలో విద్యార్థులు పచ్చ కామెర్లు బారిన పడటం, ఇద్దరు పిల్లలు మృతి చెందిన ఘటనపై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పక్కనే వున్న ఏకలవ్యపాఠశాలలో విద్యార్థులు కు సోమ వారం 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో బాలురు. 34, బాలికలు. 33, తల్లి తండ్రులు 35, సిబ్బంది8 మంది ఉన్నారు. వీటికి సంబంధించిన రిఫోర్ట్‌లు వచ్చిన తర్వాత అవసరమైన వారికి వైద్య సేవలు నిమిత్తం ఆసుపత్రికి తరలించ నున్నారు.

మంత్రి గారు వచ్చారు... వెళ్ళారు

క్షేత్ర స్థాయి పరిశీలనకు నోచుకోని సమస్యలు

అధికారులు వివరణ పైనే స్పందన

గిరిజన విద్యార్థి సంఘాల మండిపాటు

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం కురుపాం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సందర్శన మంత్రి గారు వచ్చారు... వెళ్ళారు అన్నట్లుగా ముగిసిందని గిరిజన సంఘాల నాయకులు మండిపడుతున్నారు. పాఠశాల లో వాస్తవిక సమస్యలు కనీసం చూసేందుకు ఆశక్తి చూపకుండా అధికారులు మాటలను విని తన స్పందన ప్రకటన చేయటం లో గిరిజన విద్యార్థులు పై ఏపాటి భాధ్యత ఉందో తార్కాణం అని ప్రశ్నించారు.

అలాగే అభివృద్ధి పనులు కు సంబంధించి నాయకులు కు సూచిస్తూ పనులు మంజూరు అవుతాయి భాధ్యత గా పూర్తి చేయండి బిల్లు కొంచెం ఆలస్యంగా నైనా విడుదల అవుతాయని అనటంలో విద్దూరంగా ఉందన్నారు. గిరిజన విద్యార్థులు మరణాలు, ఏకకాలంలో హెపటైటిస్ వ్యాప్తి పై చర్యలు పారదర్శకంగా ఉండాలని కోరారు.

ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేనా..?



విశాలాంధ్ర - పాలకొండ : అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన రైతులు పండిరచే ధాన్యం తినడానికి ఎగుమతికి పనికి రాదు మద్యం తయారీకి తప్ప వరి ఎందుకుఉపయోగపడదు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం వరి పంట పండించే రైతుల్లో గుబులు పుట్టిస్తుందని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ

నెల్లూరు జిల్లా రైతులు ఈ సారి రెండు పంటలు వేశారు. ఇలా రెండు పంటలు వేసి కొనాలంటే ఏం చేయాలో తెలియడం లేదన్నారు.ఏడాదికి ఒకసారి వరి సాగు చేసేలా రైతులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. ఒక సారి వరి పండిస్తే రెండో పంటగా నూనె గింజలు తృణ ధాన్యాలు సాగు చేయాలన్నారు. వరి సాగు నుంచి ఆదాయం వచ్చే ఉద్యాన,ఆక్వా రంగాలు వైపు రైతుల దృష్టి మళ్లించవలసిన అవసరం ఉందన్నారు.వచ్చే ఏడాది నుంచి ఒక పంట మాత్రమే వరి పండించేలా ప్రోత్సహస్తామనడం రైతులు అయోమయంలో పడే పరిస్థితి ఏర్పడిరదన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్‌లో 60 శాతం రబీలో విస్తర్ణంలో సాగవుతుంది. గోదావరి, కృష్ణ, పెన్నా డెల్టాల్లో వరి విస్తీర్ణమే ఎక్కువ. ఖరీఫ్‌లో వరికి ప్రత్నామ్యాయం లేదు. అలాంటిది వరి సాగు వద్దు అంటూసీఎం మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు వ్యవసాయనిపుణులు వరి లేకుండా వ్యవసాయ రంగం కనుమరుగవుతుంది. రాష్ట్రమంతా ఉద్యా వనవ పంటలు పండిచడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులు సహకరించ వన్నారు. పొరుగునున్న తెలంగాణా సహా దేశ వ్యాప్తంగా వరి సాగు పెరుగుతుంది. అందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకంలో విస్తీర్ణం తగ్గిపోతుంది.వరి సాగును లాభసాటిగా మార్చి ప్రోత్సహించాల్సింది పోయి ఈ పంట వేయవద్ద మాకీయా మిగ లందంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వరిసాగులో యూరియా వాడకంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయంటూ, నానో యూరియా డిఏపీ వాడాలంటూ ప్రకటనలు చేస్తున్నారు. అలాంటపుడు వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి రైతులకు ఎందుకు అవగాహన పరచడం లేదు. చిరు ధాన్యాల సంవత్సరంగా 2 సంవత్సరాలు కింద ప్రకటించాల్సిచారు ధాన్యాల పంటలు పండిరచడంపై నేటికి అవగాహన ఎందుకు కల్పించలేక పోయారు. వ్యవసాయ విస్తరణా ధికారులు నిద్ర నుంచి మేల్కొనక రైతులపై ఎందుకు నిందులు వేస్తున్నారు.ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర దక్కక రైతులు విలవిల్లాడు పోతుంటే ఎమ్మెల్యేలు, మంత్రులు రెట్టింపు జీతాలు పెంచుకుంటూ వేడుక చూస్తున్నారే తప్ప ఆదుకోనే ప్రయత్నం చేయలేకపోతున్నారు.తెలంగణలో గత ఏడు 6 లోల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తే ఈ ఏడు రికార్డు స్థాయిలో 80 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడానికి నిర్ణయించింది.మన ధాన్యం తిండికి పనికిరావంటే ఇతర జిల్లాల వ్యాపారస్తులు కొనుగోలు చేయక తక్కువ ధరకు కొంటారు ఒక వరి వంగడాన్ని నూతనంగా తయారు చేయడానికి వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలకు సంవత్సరాలు పడవుతుంది.వారి శ్రమంతా వృథాయేనా. వరి పరిశోధన కేంద్రాలు మూత పడా ల్సిందేనా? ప్రభుత్వాలు రైతులకు అను కూలంగా వ్యవహరించాలని రైతు మేలు కోసం పాటుపడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

శిదిలావస్థకు చేరిన పాఠశాల భవనం

పంచాయితీ యువ నాయకుడు దామోదర్

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : శిధిలావస్థకు చేరిన పాఠశాల భవనంతో విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని పోతంగి పంచాయితీ యువ నాయకుడు కొర్ర. దామోదర్ అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ వంతర్ద గ్రామంలో ఆయన పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న పాఠశాల భవనం పూర్తిగా శిథిలవస్థలో చేరి ఉండడంతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన మండల పరిషత్ పాఠశాల భవనం పూర్తిగా శిథిలవస్థకు చేరిందని చెప్పారు. దీంతో విద్యార్థులు పాఠశాలలో విద్యానభ్యాసించేందుకు భయాందోళన గురైవుతూ గత్యంతరం లేక ఒక నివాస గృహంలో విద్యనభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అనేకమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుపై అధికారులు ఆలోచించి గ్రామంలో నూతన భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో అంగన్వాడి భవనం కూడా నిర్మాణ దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. అంగన్వాడి భవన నిర్మాణానికి కూడా అధికారులు చొరవ చూపించి తక్షణమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్పందించి వంతర్ద గ్రామంలో పాఠశాలనూతన భవనం, అంగన్వాడి సెంటర్ నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకుని నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

వరదల్లో మునిగిన పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి : సీపీఎం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఇటీవల వరుసగా వచ్చినటువంటి గోదావరి శబరి నదుల వరదల వల్ల పంటచేలు మునిగిపోయి నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ బృందం డిమాండ్ చేసింది. ఆ పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, పులి సంతోష్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి ఆధ్వర్యంలో సిపిఎం బృందం మండల పరిధిలోని తోటపల్లి (మొద్దుల గూడెం) గ్రామాన్ని సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ఇటీవల వచ్చిన వరదల వల్ల పంటలన్నీ మునిగి తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ద్వారా మమ్మల్ని ఆదుకోవాలని కోరగా స్పందించిన పార్టీ బృందం పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించారు. గత రెండు నెలలుగా విడతలవారీగా శబరి గోదావరి వరదలు మండలాన్ని అతలాకుతలం చేశాయని ఇప్పటికే వ్యవసాయ సీజన్ దాటిపోయే పరిస్థితి వచ్చిందని వేసిన పంటలను గోదావరి వరద రూపంలో నష్టపరిచిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి మండలంలో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులందరికీ నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా విత్తనాలు సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, కమ్మచిచ్చు సత్యనారాయణ, కుంజా కన్నయ్య, కురసం శ్రీను గ్రామస్తులు, స్థానిక రైతులుపాల్గొన్నారు.

విలీన మండలాల సమస్యల పరిష్కరించండి : పాయం వెంకయ్య



విశాలాంధ్ర - చింతూరు : విలీన మండలాలైన ఎటపాక, కూనవరం, చింతూరు, విఆర్ పురం మండలాల్లో గత నాలుగు నెలలుగా తరచూ వస్తున్న గోదావరి వరదలకు అనేక ఇబ్బందులు పడ్డారని వారిని ఆదుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి సాయం వెంకయ్య ఒక విజ్ఞాపన పత్రంలో ఐటీడీఏ పిఓకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆ వినతి పత్రంలో 4 మండలాల్లో వేసిన పంటలు మునిగిపోయి, చేయడానికి పని లేక, ఉపాధి అవకాశాలు లేక, వందరోజుల పని కూడా లేక, కొనడానికి అందుబాటులో నిత్యవసర వస్తువు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం నిత్యవసర వస్తువులు గాని, రొక్కం గాని, నేటికి అందలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి మండలాన్ని యూనిట్గా తీసుకొని ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు రొక్కం, నిత్యవసర వస్తువులు, బియ్యం ఇప్పించాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వీలీన మండలాల ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి అమలవుతున్న ఆదికర్మ యోగి పథకాన్ని గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కళాజాతాల ద్వారా ప్రతి గ్రామంలో ప్రచారం చేసి ప్రజలకు సక్రమంగా ఆదుకోవాలని కోరారు. అలాగే ఇటీవల పోలవరం భూమి నష్టపరిహారం పొందిన గిరిజన రైతులకు రక్షణగా తమరు ఇచ్చిన ఆర్డర్ కాపీని అమలు చేయవలసిందిగా కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మండలాల తహసిల్దార్, పోలీస్ అధికారుల ద్వారా విస్తృత ప్రచారం చేయించి నిర్వాసిత గ్రామాల్లో భూమి ఆక్రమణకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలం మాజీ అధ్యక్షులు దాసరి వెంకట రమణారెడ్డి (చిట్టిబాబు) రత్తయ్య, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి : మండలం లోని అనంతగిరి పంచాయతీ పరిధి గ్రామంలలో నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు పాల్గొని విజయవంతం చెయలని సచివాలయం సెక్రటరీ దేవా తెలపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో ప్రజలతో ముఖాముఖిగా సభలు నిర్వహించాలని ఆదేశాల మేరకు నేడు రాజుపాక. తేనెపుట్టు గ్రామాలలో నేడు అనగా మంగళవారం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని ఈ సభలకు ఎంపీపీ. జడ్పిటిసి ముఖ్య అతిథులుగా హాజరవుతారని గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు లిఖితపూర్వకంగా సభ ముఖంలో తెలపరచలని తెలిపారు.

మోహన్‌కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - మోతుగూడెం : అల్లూరిసీతా రామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెం గ్రామపంచాయితీ లో స్వచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం మంచిగా నిర్వహించినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గుంపెనపల్లి మోహన్‌కు ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డును జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా కేంద్రం పాడే రులో సోమవారం, ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. మోతుగూడెం గ్రామ పంచా యితీ పరిధిలో అనేక పారిశుద్ధ్య కార్య క్రమాలు కార్య క్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లా స్థాయిలో తమకు ఉత్తమ అవార్డు దక్కిందని పంచాయతీ కార్యదర్శి మోహన్ జిల్లా కలెక్టర్ ద్వారా అందు కోవటం జరిగిందని తెలిపారు. అవార్డు అందు కున్న మోహన్‌ను మోతుగూడెం గ్రామ పంచా యతీ, చింతూరు మండల ప్రజలు, స్థానిక ఎండిఓ, సహచర ఉద్యోగులు ప్రశంసించి అభినందించారు.

పాఠశాల భవనం ప్రారంభించిన సర్పంచ్ సునీత

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలంలోని గసభ పంచాయితీ గసభ గ్రామంలో నాలుగు లక్షల నిధులతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని పంచాయితీ సర్పంచ్ సునీత సోమవారం పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించి నూతన పాఠశాల భవనం నిర్మాణం చేశామని చెప్పారు. గ్రామ సౌకర్యం కొరకు త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులకు నిధులు కేటాయించామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు సభ్యులు సత్యనారాయణ, సీతమ్మ, కృష్ణ, గోపాల్, రాజ్‌కుమార్, విసా అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోడు వ్యవసాయం పై ఇరుగ్రామాల గిరిజనుల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - సిలేరు : సీలేరు పోలీస్ స్టేషన్ పరిధి గుమ్మరేవుల పంచాయతీ చోడిరాయి, దారకొండ పంచాయితీ తోకరాయి గ్రామాల మధ్య పోడు వ్యవసాయం భూమి వివాదంతో ఆదివారం తెల్లవారుజామున కొందరు వ్యక్తులు చోడిరాయి గ్రామస్తులకు చెందిన జీడి మొక్కలు నరికి వేయడంతో రెండు గ్రామాల మధ్య గొడవలు తలెత్తాయని సమాచారంతో వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి గొడవలు పడొద్దని సీలేరు ఎస్సై సర్ది చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధి కారులకు తెలియజేశామన్నారు. దారకొండ పంచాయితీ సరిహద్దు తోకరాయి గ్రామం కొండపైన గుమ్మిరేవుల పంచాయితీ చోడిరాయి గ్రామానికి చెందిన గిరిజనులు కొండపై చెట్లు నరికివేసి పోడు వ్యవసాయం చేస్తున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో జల ప్రళయానికి కొంచరియలు విరిగి పడటమే కాకుండా పెద్దపెద్ద బండరాళ్లు తోకరాయి గ్రామం పైకి దొర్లి వచ్చాయి. గ్రామస్తుల పంటపొలాలపై బండరాళ్లు మేటు వేసాయి. కొండలపై పోడువ్యవసాయం కొరకు చెట్లు నరికి వేయడం వల్లనే ఈ దుస్థితి నెలకొందని తోకరాయి గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ, ఫారెస్ట్ వారు, పోలీసులు పోడు వ్యవసాయం వల్ల ఆప్రాంతంలో ప్రమాదం ఉందని చెప్పారు. అయినా చోడిరాయి గ్రామస్తులు పోడు వ్యవసాయం చేస్తున్నారు. ఆదివారం తెల్ల వారు గుర్తుతెలియని వ్యక్తులు తోకరాయి కొండపైన ఉన్న జీడీ,జాఫ్రా చెట్లను నరికి వేశారు.అది తెలుసుకున్న చోడిరాయి గ్రామస్తులు ఆదివారం ఉదయం తోకరాయి గ్రామంలో ఆయుధాలతో చొరబడి చంపుతామంటూ భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే గ్రామస్తులు తేరుకొని ఆడ మగ వారిని అక్కడ నుంచి తరిమివేశారు. తోకరాయి గ్రామస్తులు వెంటనే సీలేరు ఎస్సై కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడంతో ఎస్సై హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఇరుగ్రామాల గిరిజనులతో మాట్లాడి గొడవ చల్లార్చారు. మా చెట్లు నరికి వేశారు మాకు న్యాయం చేయండని చోడిరాయి గ్రామస్తులు, కొండ పోడు వ్యవసాయం వల్ల మాకు ప్రమాదం పొంచి ఉందని చోడిరాయి గ్రామస్తుల వల్ల మాకు ప్రాణహాని ఉందని తోకరాయి గ్రామ స్తులు వారి సమ స్యను ఎస్సైకి వివరించారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్టు సీలేరు ఎస్సై రవీంద్ర తెలిపారు.

ఎన్‌హెచ్ 516 వలన నష్టపోయిన ఈ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - జీకే వీధి : ఎన్ హెచ్ 516 ఈ వలన కాఫీ మొక్కలు కోల్పోతున్న కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలనీ చాపరాతి పాలెం, పెదవలస కాఫీ రైతులు గడుతూరి రమణ బాబు ఆధ్వర్యంలో పెదవలస కూడలి జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 516 జాతీయ రహదారి వలన రోడ్డు ఇరువైపులా కాఫీ మొక్కలు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వటంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు నిర్లక్ష్యం చేసున్నారని కాఫీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు అన్నారు. రైతులకు అధికారులు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చాపరాతి పాలెం, పేదవలస, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజీ : 2

అల్లూరి సీతారామరాజు

పార్వతీపురం మన్యం

మంగళవారం 7, అక్టోబర్, 2025

హరితాంధ్ర ప్రదేశ్‌కు అందరూ కృషి చేయాలి : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా గుర్తెరగాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. తద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సోమవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో స్వచ్ఛ ఆంధ్ర జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఆమె అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మణరావులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రోజు 48 మందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రధానం చేసుకుంటున్నామని, వారందరికీ అభినందనలు తెలిపారు. రాష్టంలోనే తొలిసారిగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసింది నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలో వచ్చదనం - పరిశుభ్రత ఉండాలనే సంకల్పంతో మొదటి నుంచి పరిసరాల పరిశుభ్రతకు, మొక్కలు నాటాలని సిఎం పిలుపునిచ్చిన సంగతిని మంత్రి గుర్తుచేసారు. అలాగే ప్రతి ఇంటి నిర్మాణ సమయంలోనే ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సిఎం తెలిపారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తద్వారా మన ఇల్లు, పరిసరాలు, వీధి, గ్రామం, జిల్లా స్వచ్ఛతకు మారుపేరుగా ఉంటుందని అన్నారు. అయితే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేసినపుడే అది సాధ్యం కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. తడి, పొడి చెత్తలను వేర్వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని, ఇందుకు వాటి వినియోగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ప్రతి 3వ శనివారం కచ్చితంగా %ూూూూ% ను అమలు చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, ఈ విషయాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఇంటిలో ఆడబిడ్డలు, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడేలా అందరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని చెప్పారు. మరుగుదొడ్లు లేనివారు టాయిలెట్స్ నిర్మాణం కొరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. అలాగే మీ పిల్లల పుట్టిన రోజున కచ్చితంగా ఒక మొక్కను నాటాలని, తద్వారా హరితాంధ్రప్రదేశ్ రూపుదిదుకోగలదన్నారు. మీ ఇంటిలో వృధాగా ఉండే వస్తువులు, వస్త్రాలు, ఆహారాన్ని ఇతరులకు ఉపయోగపడేలా స్టాండులను ఏర్పాటుచేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి నెల మూడవ శనివారం ను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాస్థాయి అవార్డులను అవార్డు గ్రహీతలకు ఇతర అతిధులతో కలిసి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి అవార్డులకు ఎంపికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అన్ని విభాగాల్లో రాష్ట్ర స్థాయి అవార్డులకు జిల్లా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఎక్కడా లేనివిధంగా స్వచ్ఛతకు 15 అవార్డులను ప్రకటించడం ఈ రాష్ట్రంలో ప్రారంభించబడిందని అన్నారు. ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లా డుతూ ప్రభుత్వం సంకల్పించే మంచి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను అలవాటుగా చేసుకోవాలని, వాతావరణం కలుషితం కాకుండా ఉండేలా కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ ను విడనాడాలని, దానివలన కలిగే అనార్ధలను ప్రజలకు వివరించాలని అన్నారు. శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛ ఆంధ్ర అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష.. పదివేల జరిమానా

విశాలాంధ్ర - అనంతగిరి : ఓ హత్య కేసు లోని నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10 వేల జరిమానా విధించిన చోడవరం కోర్టు అందుకు సంబంధించిన వివరాలను అరకు సీఐ హిమగిరి, ఎస్ఐ డి.శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు. 2017 తేదిన కొర్రావు లక్ష్మిని కోరిక తీర్చలని కంటా సూరిబాబు పదేపదే వేధించేవాడు. అందుకు ఆమె నిరాకరించడంతో పాటు జరిగిన విషయాన్ని ఆమె స్థానికులకు చెబుతుండగా వెనుకనుంచి వచ్చిన కంట సూరిబాబు కత్తి తీసుకుని లక్ష్మి కడుపుభాగంలోని పొడిచి హత్య చేశాడు. దీనిపై అప్పటి అరకు సీఐ సింహాద్రినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. తరువాత అరకు సీఐ వెంకునాయుడు చార్జిషీట్ దాఖలు చేసి చేశారు. 24 మంది సాక్షులను విచారించిన కోర్టు.. చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జీ ఎమ్.హరినారయణ తుది తీర్పును సోమవారం వెల్లడించారు. కంట సూరిబాబును దోషిగా నిర్ధారించారు. సూరిబాబుకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటుగా రూ.100 జరిమానా విధించమే కాకుండా జరిమానా చెల్లించని పక్షంలోని అదనంగా మరో రెండు నెలల కఠిన కారాగార శిక్ష విదించాలని తీర్పునిచ్చారు. సాక్షులను సకాలంలోని కోర్టులో హాజరప రచడంలోని సహకరించిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, అరకు సీఐ హిమగిరి, అనంతగిరి ఎస్ఐ శ్రీనివాసరావును చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎమ్. హరినారయణ అభినందించారు.

జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు మేరకు చింతూరు లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6. తేదీ. నుండి 11 వరకు నిర్వహించబడుచున్న టీచింగ్ ఎట్ ది రైట్ లెవెల్ (టీఆర్‌ఎల్) శిక్షణ కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ సోమవారం సందర్శించారు, ట్రైనింగ్ గురించి ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఈ శిక్షణ తరగతి గది పునర్నిర్మాణంలో ఏ విధంగా తోడ్పడుతుందని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ కి సంబంధించిన షెడ్యూల్ గురించి రిసోర్స్ పర్సన్ లను అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గది బోధనలో అనుసంధానించాలని తెలియజేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో అన్ని పరీక్షలు చాలా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని దానికనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలియజేశారు. శిక్షణ కేంద్రంలో మొత్తం 120 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులకు మొదటి విడతలో తేదీ.6. నుండి .08. వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1,2 మరియు క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

చలించని ఆర్ అండ్ బి..

ప్రమాదాల నివారణకు చొరవ చూపిన పోలీస్ శాఖ

విశాలాంధ్ర - జీకే విధి : మండలంలో రోడ్లకి ఇరువైపులా పిచ్చి మొక్కలు పేరుకుపోయి వాహనాలకు ప్రమాదంగా ఉన్న చలించని ఆర్ అండ్ బి సిబ్బంది. పేరుకుపోయిన పిచ్చి తుప్పలతో ప్రమాదాలు జరుగుతున్నాయని పత్రికలలో కథానాన్ని స్పందిస్తూ గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ బృందం ఆర్ వి నగర్ నుండి రామగడ్డ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో పిచ్చి మొక్కలను తొలగించిన పోలీస్ సిబ్బంది.రోడ్ యాక్సిడెంట్స్ గురించి ప్రజలకు అవగాహన తెలుపుతూ హెల్మెట్ వాడాలని వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచనలు ఇచ్చారు.ఆర్ అండ్ బి అధికారులు చేయలేని పనిని పోలీస్ సిబ్బంది చేసి చూపినందుకు వాహనదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏడేళ్లు అయినా ఇప్పటికీ పూర్తికాని బొడ్డపుట్టు రోడ్డు

తక్షణమే పనులు పూర్తి చేయాలని మణుగూరు బాబూజీ డిమాండ్

విశాలాంధ్ర - పెదబయలు : మండలంలో కుంతుర్ల పంచాయతీ కే.బొడ్డాపుట్టు గ్రామానికి అశ్వంపూర్తిగా వదిలేసిన రహదారి నిర్మాణం పూర్తి చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు బాబుజి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో బాబూజీ మాట్లా డుతూ సుమారు 2018 సంవత్సరంలో కె బొడ్డపుట్టు గ్రామానికి రోడ్డు మంజూరు అయ్యిందని సగం వరకు పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారని అన్నారు. నిత్యం 3 గ్రామాల ప్రజలు ఇదే మార్గాన ప్రతిరోజు నిత్యావసర సరుకులు, ఆసుపత్రి, మార్కెట్ కి పెన్షన్ తీసుకో వడానికి వృద్దులు ప్రయాణిస్తున్నారని రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదని, అనేక సార్లు ఐటీడీఏ స్పందన, మీ కోసంలో దరఖాస్తులు చేస్తున్న ఎటువంటి పరిస్కారం లేదని అన్నారు. జిల్లా కలెక్టరేట్, ఎమ్మెల్యే లకు కూడా వినతులు అందిస్తూనే ఉన్నామని అయినా పరిస్కారం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తక్షణమే రోడ్డు పూర్తి పూర్తి చేయాలని లేకుంటే 3 గ్రామాల ప్రజలతో కలిసి ఐటీడీఏ, కలెక్టరేట్ ల వద్ద నిరసనలు చేస్తామని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మణుగూరు గున్నిదొర (గ్రామపెద్ద) వి.అప్పలరాజు (పీసా కమిటీ) గిరిజన విద్యార్థి సంఘం నాయకులు రామారావు, బాబురావు, కృష్ణ, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

అందరి సహకారంతో మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఊర్మిళ

విశాలాంధ్ర - చింతపల్లి : అందరి సహకారంతో చింతపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిలో ఊర్మిళ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పరంగా అనుభవం ఉన్న తాను తన భర్త తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ప్రోత్సాహంతో రాజకీయరంగంలో అడుగు పెట్టి గతంలో కొత్తపాలెం పంచాయతీ సర్పంచ్‌గా సేవలు అందించడం జరిగిందన్నారు. ఆ అనుభవంతో నేడు కూటమి ప్రభుత్వం కల్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అవకాశాన్ని అందరి సహకారంతో సద్వినియోగం చేసుకుంటానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ల ఆశీస్సులతో జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరిల ప్రోత్సాహం స్థానిక నాయకత్వం యొక్క సహకారంతో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అన్ని విధాల అభివృద్ధి పరుస్తానన్నారు.

వ్యాపార సముదాయాల్లో ధరల పట్టికను అమర్చాలి

విశాలాంధ్ర- పెదబయలు : తగ్గిన జీఎస్టీకి అనుగుణంగా వ్యాపార సముదాయాల్లో మరల పట్టికను అమరచి అదే విధంగా అమలు పరచాలని వినియోగదారుల సంఘ పెదబయలు అధ్యక్షులు కూడా కృష్ణబాబు సోమవారం వర్తకులకు సూచించారు. నూతన జీ ఎస్టీ ధరలకు అనుగుణంగా వర్తకులు వస్తుసేవలను విక్రయాలు జరపాలని కూడా కృష్ణబబు అల్లూరిసీతా రామరాజు జిల్లా జిల్లా కన్స్యూమర్ ప్రోటక్షన్ కౌన్సిల్ మెంబర్ పాంగి శివప్రసాద్ లు పేర్కొన్నారు. పెదబయలు మండల కేంద్రంలో నిర్వహించబడ్డా నూతన ధరల ప్రక్రియ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బూడిదే చిట్టిబాబు జిల్లా వినియోగదారుల సంఘాల సామాఖ్య అధ్యక్షుడు రిటైర్డ్ జీఎస్టీ అధికారి పాంగి సోములు విజిలెన్స్ అండ్ హత్యాచారాల నిరోధకచట్టం జిల్లా మెంబర్ చెండా లోహితాసుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సెప్టెంబరు 22 వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం అమల్లో తీసుకువచ్చిన నిత్యవసారాల సరుకుల తగ్గింపు ధరలకు అను గుణంగా వర్తకులు అమ్మకాలు జరపాలని తగ్గింపు ధరలకు అనుగుణంగా కాకుండా పాత ధరలకే నిత్యావసర సరుకులు అమ్మకాలు జరుగుతున్న కారణంగా వినియోగదారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముండని ఆవేదనవ్యక్తం చేశారు సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపని కారణంగానే వినియోగదారులు నష్టపోతున్నారని అలాగే వినియోగదారుడికి వర్తకుడికి మధ్య లాబాల నుద్దేశించి ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమంలో ప్రతి వర్తకుడు తమ షాపు ముందు ధరల పట్టిక అనేది తప్పనిసరిగా ఏర్పార్చాలని కాలం చెల్లిన వస్తువులు విక్రహించారాదనీ ధరల పట్టిక ఏర్పరిచడం మూలంగా వస్తువు యొక్క ధరను వినియోగదారుడు తెలుకోగలుగుతాడని వర్తకులను సూచించారు వినియోగదారుల సంఘాల సామాఖ్య వారు ధరల పట్టికను పెట్టడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గాదె అప్పారావు వర్తక సంఘం ప్రెసిడెంట్ల లొట్టి త్రినాథరావు పల్టాసింగి భాస్కరరావు జీసిసి మేనేజర్ జీసిసి సిబ్బంది పాల్గొన్నారు.

పేసా సభ్యులకు హక్కులు కల్పించాలంటూ మండల స్థాయి సమావేశం

విశాలాంధ్ర - జీకే విధి : గూడెం కొత్త వీధి మండల పేసా అధ్యక్షులు కొర్ర బలరాం అధ్యక్షతన గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో పేసా మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రధానంగా పీసా ఎన్నికల అనంతరం ఏర్పడిన పరిస్థితులపై చర్చించడం జరిగింది. సభలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ, ఐదవ షెడ్యూల్ పరిధిలో పేసా నిబంధనల ప్రకారం ఎన్నికైనప్పటికీ, పేసా సభ్యులకు గ్రామసభలలోనూ, ప్రభుత్వ కార్యకలాపాలలోనూ అవసరమైన ప్రాధాన్యత లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పేసా చట్టం ఉద్దేశించిన ప్రకారమే సభ్యులకు హక్కులు కల్పించాలని, వారిని అన్ని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములుగా భావించాలని వారు స్పష్టం చేశారు.ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) దృష్టికి తీసుకెళ్లాలని, ఇందుకోసం మండలంలోని అన్ని పీసా సభ్యులచే ఒక సమిష్టి వినతిపత్రం సమర్పించాలని సమావేశంలో నిర్ణయించారు. సభలో మండల అధ్యక్షులు గొర్లె వీర వెంకట్, ఉపాధ్యక్షులు కొర్ర భూపతి, ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, కోశాధికారి లకే రామచంద్రుడు, కార్యవర్గ సభ్యులు చిక్కుడు అశోక్, చెర్రికి బాలరాజు, వంతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నివాస గృహాలు ఎక్కువగా మంజూరు చేయాలి

టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కల కళ్యాణి

విశాలాంధ్ర - జీకే విధి : గూడెం కొత్త వీధి మండలంలో 16 పంచాయతీల ప్రజలు పెంకుటిల్లు పూరి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి నివాస గృహాలు ఎక్కువ మొత్తంలో మంజూరు చేయాలని ప్రపంచ నివాస దినోత్సవం సందర్భంగా జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కల కళ్యాణి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలో పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు సరవేగంగా నిర్మాణం పనులు జరుగుతుందన్నారు. గృహాలు మంజూరైన బిల్లులు మంజూరుకాక హౌసింగ్ లబ్ధిదారులు గృహాలు మధ్యలోనే ఆపేశారని ఆమె అన్నారు. అలాగే ఎన్టీఆర్ గృహాలకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరు కాలేదని ఆమె తెలిపారు. ఇప్పటికైనా స్పందించి హౌసింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి అధికారులు కోరారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల ప్రారంభం

విశాలాంధ్ర - హుకుంపేట : జిల్లా సైతం ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల ప్రారంభనికి మండ లంలోని హుకుం పేట ప్రభుత్వ పాఠశాలలోని అధ్యాపకులకు సోమవారం శిక్షణ కార్యక్ర మనికి ఉప విద్యాశాఖ అధికారి ఎస్. చెలయ్య జ్యోతి ప్రజ్వానులతో ప్రారంభం చేసారు. శిక్షణ తరగతులు ఉద్దేశాలు విద్యార్థులకు కనీస అభ్యస ప్రక్రియ కొన్ని సలహాలు సూచనలు అందించారు ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ 10వతరగతి విద్యా రిణి విద్యార్థు లకు గతంలోని రాసిన పరీక్షలకు తక్కువగా మర్కులు వచ్చి పిల్లలకు ఇప్పటి నుంచి వాళ్లకు సంబందిత ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా కృషిచే యాల న్నారు. గత ఏడాది ఫలితలు కంటే ఈ సారి నూరు శాతం పది ఫలితలు వచ్చే విధంగా ఉపాధ్యా యులు విద్యార్థులకు నైపుణ్య బోధన ఇవ్వలన్నారు ఈ కార్యక్రమనికి డిసిఇని సెక్రటరీ సువర్ణ రాజు మండల 2 విద్యాశాఖ అధికారి ఈశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా రింతాడ

విశాలాంధ్ర - జీకే వీధి : కొత్త వీధి మండలం రింతాడా పంచాయితీ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికయింది. ఇందులో భాగంగా పాడేరులో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా రింతాడా సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ అవార్డును స్వీకరించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా రింతాడ పంచాయతీ ఎన్నిక కావడంతో స్థానిక గ్రామ ప్రజలు, సచివాలయం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిజమైన వారియర్స్ పారిశుధ్య కార్మికులే



విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన జిల్లా స్వేచ్ఛంద్ర పారిశుధ్య అవార్డు ప్రధానం కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ మాట్లాడుతూ నిజమైన వారియర్స్ పారిశుధ్య కార్మికులేనని గ్రామాలలో పారిశుధ్య కార్మికుల వల్ల ప్రజలు ఆరోగ్యాంగా ఉంచడానికి పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి పారిశుధ్య కార్మికులు కాపాడే గొప్ప వారియర్స్ అని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్,రాష్ట్ర జానపద కళ చైర్మన్ వంపూరు గంగులయ్య సెంట్రల్ కాఫీ బోర్డు సభ్యులు కూరసా ఉమా మహేశ్వరారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ గ్యానా ప్రకాష్ సర్పంచులు ఎంపీటీసీలు టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూపరమైన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్లను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రలు అన్నారు. సోమవారం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ ను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే విజయచంద్రలు కలిసి ప్రారంభించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటుచేసిన వివిధ విభాగాలను మంత్రి గుమ్మడి సంధ్యారాణి,ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యే విజయ్ చంద్ర,జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తో కలిసి పరిశీలించారు. రెవిన్యూ క్లినిక్ విచ్చేసిన అర్జీదారులతో మంత్రి మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈరోజు సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ క్లినిక్ ఏర్పాటు చేయడం అద్భుతమైన కార్యక్రమమని తెలిపారు. ఈ క్లినిక్ ద్వారా అన్ని రకాల రెవిన్యూ సమస్యలు, రెవిన్యూ సర్వీస్ మేటర్స్ త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టరును మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఇతర రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీబాబుకు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర 2025 అవార్డు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామ రాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లికిచెందిన వ్యవసాయ సాంఘిక అభివృద్ధి సంస్థ (ఎ.ఎస్.డి.ఎస్) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర 2025" అవార్డు సాధించింది. ఈ విషయాన్ని సంస్థ వ్యవస్థాపకులు వి.గాంధీ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 6 (సోమవారం)న స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో జిల్లా స్థాయిలో ఎ.ఎస్.డి.ఎస్ సంస్థకు అవార్డు లభించింది. గాంధీ బాబు మాట్లాడుతూ, ఈ అవార్డులు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాల కింద శుభ్రత కార్యకలాపాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సంస్థలు, వ్యక్తులను గుర్తించి ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ప్రజా ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్, రీయుజ్, రీసైకిల్) విధానాల అమలులో సరికొత్త ప్రమాణాలు ఏర్పరచిన వారిని ఈ అవార్డులు గుర్తిస్తాయని చెప్పారు. 2025 సంవత్సరానికి గాను నిర్వహించిన రాష్ట్ర స్థాయి శుభ్రత సర్వే ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 27 వరకు కొనసాగిందని, పరిశీలన అనంతరం తుది విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో తమ సంస్థకు అవార్డు దక్కడం ఎంతో ఆనందంగా ఉందని ఉండవల్లి గాంధీ బాబు పేర్కొన్నారు. ఇలాంటి అవార్డులు తమ బృందానికి మరింత ఉత్సాహం, నిబద్ధతను కలిగిస్తాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ - 2025లో మెరిసిన సున్నంపాడు పంచాయతీ

విశాలాంధ్ర - మారేదుమిల్లి : అల్లూరి జిల్లా మారేదుమిల్లి మండలం సున్నం పాడు పంచాయతికి ఉత్తమ క్లాప్ మిత్ర అవార్డు గుర్తింపు రావటంతో సచివాలయ సిబ్బంది అనందం వ్యక్తం చేసారు. సున్నం పాడు పంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్న మడకం రామన్న దొరకు స్వచ్ఛ-ఆంధ్ర అవార్డు 2025 ద్వారా అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమం అల్లూరి జిల్లా పాడేరు ప్రముఖ ఫంక్షన్ హాల్ నందు కలెక్టర్ దినేష్ కుమార్ వారి ఆధ్వర్యంలో అవార్డు మరియు సర్టిఫికెట్ బహుకరించడం జరిగింది. అవార్డు స్వీకరించిన మడకం రామన్న దొర నా వంతు బాధ్యతగా నాకు ఇచ్చిన పనిని శ్రద్దగా నిర్వహిస్థానని అనందం వ్యక్తం చేసారు. ఈ అవార్డు కార్యక్రమం లో కూటమి నాయకులు మరియు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మాజీ మంత్రి వర్యులు టిడిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్, మరియు అరకు పార్లమెంట్ జనసేన పార్టి ఇంచార్జ్ గా మరియు రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, సున్నంపాడు పంచాయతీ సర్పంచ్ వెలుగురి చిన్న లచ్చి రెడ్డి,సంబంధిత అధికారులు ఈ అవార్డు కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆసమస్యలను తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను స్వీకరించారు. తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యపై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యేను కార్మికులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మూతపడిన ఫ్యాక్టరీ సమస్యపై ఏళ్ళ తరబడినా ఎవరు మా సమస్య పరిష్కారంపై మాట్లాడలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే మా సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేసినందుకు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. మీరుణం ఎప్పటికీ తీర్చుకోలేమని ఎమ్మెల్యేకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూ సమస్యలు పరిష్కరించాలని వినతులు అందించారు.

వసతి గృహంలో విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - బెలగాం/పార్వతీపురం టౌన్ : జిల్లాలోని కురుపాం గిరిజన వసతి గృహంలో బాలికలు పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం కురుపాం గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అనంతరం వైద్య, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు గల కారణాలు గిరిజన సంక్షేమ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చికిత్స పొందుతున్న బాలికలు ఆరోగ్యంగా ఉన్నామని అన్నారు. ఎందువలన వచ్చింది అనే అంశాలను నిర్ధారించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను పంపిస్తామని చెప్పారు. ఇప్పటికే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని మంత్రికి వివరించిన వైద్యులు, బాలికలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అక్కడినుంచి పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న వైద్యంపై వైద్యులతో మాట్లాడారు. నీటి కాలుష్యం కారణంగా పచ్చకామెర్లు వ్యాధికి అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. నీటిలో బిలురుబిన్ శాతం ఎక్కువ ఉండటం వలనే ఈ పరిస్థితి ఉండవచ్చని తెలిపారు. ఎక్కడ ఎక్కువగా కేసులు వస్తున్నాయో గుర్తించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వైద్య అధికారులతో పాటు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని అన్నారు. విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో ఫోన్ లో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్యం, వారికి అందుతున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించిచసారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, డిసిహెచ్ఎస్ డా. గొర్లి నాగభూషణరావు, ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. నాగ శివ జ్యోతి తదితరులు వున్నారు.

విశాలాంధ్ర
పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 7, అక్టోబర్, 2025

ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్య అభ్యసించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యను చదువుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ అన్నారు. విద్యార్థులు గణితం పై మంచి పట్టుసాదించాలని ఆమె పేర్కొన్నారు.సోమవారం డిడి తో కలిసి మండలంలో గల అల్లం పుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.కొంత సమయం విద్యార్థు లతో ముచ్చటించి పదవ తరగతి విద్యార్థులకు గణితం,హిందీ సబ్జెక్టు సంబంధించిన పలు ప్రశ్నలు వేసినప్పుడు విద్యార్థులు వెనుకబడి ఉండటాన్ని గమనించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేదిశ గా చర్యలు చేపట్టాలని పిల్లలు గణి తం పై పట్టు సాధించేలా విద్యను అభ్యసించాలని ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పీజీఆర్ఎస్ సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్ ఏర్పాటుచేశామని, అవకాశం మేరకు అర్జీదారుని సమక్షంలోనే అక్కడికక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారంతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఆ దిశగా పరిష్కారం ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 100 మంది అర్జీదారుల నుంచి వినతులను జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రెవిన్యూ క్లినిక్ ద్వారా త్వరతగతిన సమస్యలు పరిష్కారం కావాలని తెలిపారు. వీలైనంత వరకు అర్జీదారు సమక్షంలో సమస్య పరిష్కారం అయితే వారు ఆనందపడతారని అన్నారు. అలాగే మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలన్నీ నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు. పరిష్కారం అయిన వినతుల పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచాలని, ఆదిశగా చర్యలు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి, జిల్లా నీటియాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డా.టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.ఎస్.మన్మథరావు, జిల్లా ఉద్యాన వన శాఖాధికారి టి.సంతోష్ కుమార్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి.లక్ష్మణరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం.బాల సరస్వతి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు యాక్ట్ 30ని రద్దు చేయాలి : ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర - బెలగాం : పోలీసు యాక్ట్ 30 ని రద్దు చేయాలని సోమవారం పార్వతీపురం రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) కార్యాలయంలో సిపిఐ జిల్లా నాయకులు ఆర్వీఎస్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్వతీపురం పట్టణంలో జిల్లాలో అమలౌతున్న యాక్ట్ -30ని రద్దు చేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించినందుకు ప్రజాసంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను, రౌడీ సీట్లను ఎత్తివేయాలని, శాంతిభద్రతల పేరుతో ప్రజాసంఘాలను నిలవరించే కుట్రలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని నాయకులు అన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరిస్తామని ప్రజల హక్కులను రక్షిస్తామని అధికారంలోకి వస్తున్న పాలకులు ప్రజలకు ఉచితంగా అందించాల్సిన వైద్య విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో చేపట్టకుండా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పేరుతో ప్రైవేటీకరణకు అడుగులు వేస్తున్నదని ఈ ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ గత నెల 30 వ తేదీన పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేసి నిరసన తెలియజేసినందుకు యాక్టు-30 పేరుతో అక్రమంగా కేసులు బనాయించారని వీటిని వెంటనే ఎత్తివేయాలని, అలాగే ప్రజా నాయకులపై తెరచిన రౌడీషీట్లను ఎత్తివేయలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పి. ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంఘాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటం ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగిస్తాయని, ప్రజలకు ప్రజాస్వామ్య దేశంలో వారి హక్కుల కోసం ఆందోళన చేసే హక్కు ఉందని, కానీ వాళ్ల హక్కులను హరించే యాక్టు-30 వంటి నిరంకుశ యాక్టులను నిరసిస్తూ ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణమూర్తి, జిల్లా నాయకులు బివి రమణ, గొర్లి సన్యాసిరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి పి. భాస్కరరావు, నాయకులు పి. సంగం, కాంగ్రెస్ నాయకులు తీళ్ళ సూర్యనారాయణ, గిరిజన సంక్షేమ సంఘం కార్యదర్శి పి. రంజిత్ కుమార్, గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స నరసింగరావు. రైతు కూలి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. శ్రీను నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. భాస్కరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డిని ప్రజాసంఘాల నాయకులు కలిసి యాక్ట్ -30 పి రద్దు చేయాలని మెమోరాండం అందచేశారు.

మన్య ప్రాంతానికి 'పట్టణ' శోభ

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో జాతీయ రహదారుల పనులు శర వేగంగా జరుగుతున్నాయి. దీంతో మన్య ప్రాంతానికి "పట్టణ" శోభ సంతరించు కుంది. ఈ మేరకు రాజమండ్రి , కాకరపాడు, క్రిష్ణదేవి పేట, పెదవలస, రింతాడ తదితర గ్రామాల మీదుగా చింతపల్లి మండలంలోని లోతు గెడ్డ జంక్షన్, ఆంధ్రా కశ్మీర్ లంబసింగి, తాజంగి, పాడేరు, ఎస్ కోట మీదుగా విజయనగరం వరకు 516 జాతీయ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతీయ రహదారుల విస్తరణ నిర్మాణాల పుణ్యమా అంటూ ఇరుకుగా ఉన్న కాకరపాడు, కేడీపేటకొండ రహదారులు (ఘాట్ రోడ్ లు) విశాలంగా రూపు దిద్దు కున్నాయి. దీంతో అటుగా ప్రయాణం చేసే ప్రయాణికులను (చూపరులను) ఈ రహదారులు విశేషంగా ఆకట్టు కుంటున్నాయి. ఈ క్రమంలో అటుగా ప్రయాణించే ప్రయాణికులతో పాటు, తొలిసారిగా మన్య ప్రాంతంలో పర్యటించే పర్యాటకులు వారి వారి సెల్ ఫోన్ లలో జాతీయ (హైవే) రహదారి అందాలను (చిత్రాలను) మొబైల్ ఫోన్ లలో (చిత్రీకరిస్తున్నారు) బందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నుంచి అల్లూరి జిల్లా కాకరపాడు మీదుగా కే డి పేట, పెదవలస, చింతపల్లి , లోతు గెడ్డ జంక్షన్ , లంబసింగి జంగి, జి మాడుగుల పాడేరు మీదుగా అరకు ఎస్ కోట మీదుగా విజయనగరం వరకు 516 %జు% జాతీయ రహదారుల నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం 516 %జు% జాతీయ రహదారి నిర్మాణ పనులు శరావేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జాతీయ రహదారు లను హైవే అథారిటీ అధి కారులు కూడా ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తున్నా రు. ఈ క్రమంలో జాతీయ రహదారులు అందంగా రూపుదిద్ద కుంటున్నాయి. చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన రహదారికి ఇరు వైపులా వాహన చోదకుల సౌకర్యార్థం రాకపోకలకు ఇబ్బంది కలగకుండా సోలార్ విద్యుత్ దీప కాంతులతో పాటు రహదారికి ఇరువైపులా రేడియం బల్బులు కూడా అమర్చుతున్నారు. అదే క్రమంలో ఎక్కడి కక్కడ రాక పోకలకు ఇబ్బందులు తలెత్తకుండా సిగ్నల్ లైట్ లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. బస్ షెల్టర్ లు ఏర్పాటు: - చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల పరిధి లో ఉన్న గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం బస్ షెల్టర్ లు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పెదవలస, అసరాడ, సంకాడ , రింతాడ, అంతర్ల, చింతపల్లి, లోతుగెడ్డ జంక్షన్, రాజుపాకల, లంబసింగి తదితర గ్రామాల్లో బస్ షెల్టర్ లను ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు: - 516 %జు% జాతీయ రహదారుల నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారులు చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల పరిధి లో హైవే అథారిటీ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలలో బాగంగా సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఇటీవల కాలం లో జాతీయ రహదారులపై పలు ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో, వాటి నివారణ కు ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ దీపాలు, రహదారి విస్తరణ లో రేడియం లైట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా వాహన చోదకుల సౌకర్యార్థం, రాకపోకలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గాను సమస్యాత్మక మైన పలు ప్రాంతాల్లో ఈ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.అలాగే పాఠశాలల సమీపంలోనూ ఈ బోర్డు లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వాహనదారులు గమనించి ప్రమాదాలు సంభవించకుండా ప్రయాణాలు సాగించాల్సి అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంతీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారంనాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఏడుగురు ఫిర్యాదుదారులు రాగా,వారినుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కొన్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలు వాస్తవాలై నట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధానకార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుడిసిఆర్బీ సిఐ ఆదాం, ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బందిపాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

విశాలాంధ్ర - బెలగాం : బత్తిలి, తోణాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్వచ్ఛఆంధ్ర జిల్లా స్థాయి అవార్డులు దక్కాయని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు, స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డా. టి.జగన్ మోహనరావు వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన స్వచ్ఛ అంధ్ర అవార్డులు ప్రధానోత్సవంలో గిరిజన శాఖ మంత్రి వర్యులు, పార్వతీపురం, కురుపాం శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ అవార్డులను ప్రధానం చేశారు. బత్తిలి, తోణాం వైద్య సిబ్బందికి డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులు అభినందనలు తెలియజేశారు. ప్రతీ పిహెచ్సీలో పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు.

లబ్ధిదారునికి వినికిడి పరికరం పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన సమస్యలకు సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి చర్యలు తీసు కుంటున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండలం నర్సిపురం నుంచి బిడ్డక రమణమూర్తి అర్జీని కలెక్టరుకు అందిస్తూ, తనకు వినికిడి సమస్య ఉందని, కావున వినికిడి పరికరాన్ని మంజూరు చేయాలని కోరారు. తక్షణమే కలెక్టర్ స్పందిస్తూ జిల్లా విభిన్న ప్రతిభావంతులశాఖ ప్రతినిధిని ఆదేశిస్తూ వినికిడి పరికరాన్ని అర్జీదారునికి కలెక్టర్ పంపిణీచేశారు. అర్జీఇచ్చినవెంటనే తన సమస్య తీరడంపట్ల అర్జీదారుడు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సే ప్రభుత్వానికి ముఖ్యం

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర - పార్వతీపురం : పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సే ఈప్రభుత్వానికి ముఖ్యమని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఇద్దరు మినహా అందరూ ఆరోగ్యంగానే ఉన్నారని, ఆఇద్దరికీ ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఒక గంటలో 37 మందిని ఇంటికి పంపనున్నట్లు తెలిపారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పిల్లలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, జిల్లా అధికార యంత్రాంగముతో కలిసి సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శించడానికి రావడం జరిగిందని అన్నారు. పిల్లలకు ఆరోగ్యం బాగాలేనందున వారందరిని ఆసుపత్రిలో చేర్పించామని, ఇప్పటివరకు 140 మంది పిల్లలను ఆసుపత్రిలో ఉన్నట్లు చెప్పారు. రోజు రోజుకి సంఖ్య పెరుగుతుందని చాలా మందిలో అనుమానం ఉందని, కాని నిజానికి వారందరిని ముందు జాగ్రత్త చర్యగా మాత్రమే ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. పచ్చకామెర్లుఅంటువ్యాధి కానప్పటికీ, రోగి తినే ఆహారం, నీరు, మరుగుదొడ్లు వంటివి వినియోగించడం వలన అక్కడ ఉండే 611 మంది పిల్లలకు వ్యాధి సోకే అవకాశం ఉందని అన్నారు. అందులో భాగంగా వారందరిని పరీక్షించి జలుబు, దగ్గు, జ్వరం, కడుపు నొప్పి, ఇతర ఏ సమస్య ఉన్నప్పటికీ వారిని ముందు జాగ్రత్తగా ఆసుపత్రికి పంపుతున్నట్లు చెప్పారు. తద్వారా పిల్లలకు, తల్లితండ్రులకు ఏమికాదనే మనోధైర్యం ఉంటుందన్నారు. 140 మందిలో 44 మంది విశాఖపట్నం కేజీహెచ్ లో ఉన్నారని, ఆదివారం వారందరిని పరామర్శించి బాగోగులు తెలుసుకున్నామని, ఇద్దరు మినహా అందరూ ఆరోగ్యంగానే ఉన్నట్లు వివరించారు. ఆ ఇద్దరు పిల్లల్లో రక్తం తక్కువగా ఉందని, ఒక అమ్మాయికి సికిల్ సెల్ ఎనిమియాఉన్నందున రక్తం తక్కువగా ఉందని, ఆఇద్దరిని ఐసియులో ఉంచి ప్రత్యేక వైద్యం అందించడం జరుగుతుందన్నారు. మిగిలిన పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండి ఆహారం తీసుకుంటున్నారని, వారితో పాటు కు, తల్లితండ్రులకు ఆహారం అందించి ఉంచుతున్నామని మంత్రి పేర్కొన్నారు. పార్వతీపురంలో ఉన్న 96 మంది పిల్లలకు గాను 37 మంది పిల్లలు ఒక గంటలో ఇంటికి పంపుతున్నట్లు తెలిపారు. ఇంటికి వెళ్లిన తదుపరి కూడా అలా వదిలివేయకుండా స్థానిక సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బందితో పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. సకాలంలో పిల్లల పట్ల కలెక్టర్ తక్షణమే స్పందించి వైద్యాన్ని అందించే దిశగా చర్యలు తీసుకున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రతి పిల్లవాణ్ణి జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే కచ్చితంగా వారంలో ఒక రోజు గిరిజన సంక్షేమ శాఖపై సిఎం సమీక్షస్తున్నారని, పిల్లల ఆరోగ్యం పట్ల వివరాలు అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. నెలలో రెండు సార్లు కేబినెట్ జరుగుతుందని, అన్ని విధాలుగా పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తూ, వారు పూర్తి ఆరోగ్యవంతులైన పిదప పాఠశాలకు పంపుతామని అన్నారు. రాష్ట్రంలో 199 గురుకులాలు, 371 ఆశ్రమ పాఠశాలలు, 187 ప్రీ, పోస్ట్ మెట్రిక్ పాఠశాలలు ఉన్నాయని, అన్నింటికీ అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని గుర్తుచేశారు. విద్యార్థులకు గ్లాసులు, కంచాలు, దుప్పట్లు, కాస్మోటిక్స్ పంపిణీ చేశామని, మరుగుదొడ్లు, అదనపు గదులు, ఆర్.ఓ ప్లాంటు ద్వారా తాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సే ఈ ప్రభుత్వానికి కావాలని, అందుకోసం అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రెండు గంటలకు పిల్లల ఆరోగ్యాన్ని వైద్యులు గమనిస్తున్నారని అన్నారు. ఈపర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, డి సి హెచ్ ఎస్ నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగశివజ్యోతి,వైద్యులు ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా గ్రామాల్లో ఎక్కడా గుంతల్లో నీటినిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని, అన్ని పంచాయతీల్లో తహసీల్దార్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో త్రాగునీరు క్లోరినేషన్, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలిపారుఅక్టోబర్ 6న జిల్లాలోని పాచిపెంట, మక్కువ, సాలూరు, బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం, కొమ రాడ కొమరాడ గరుగుబిల్లి, జిఎం వలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టం, పాలకొండ, సీతంపేట, భామిని మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో పంచాయితీలు మరియు వాటి సంబంధిత గ్రామాల నందు పారిశుధ్య కార్యాక్రమం నిర్వహించి కాలువల పూడికలు తీసి మురుగు నీరు నిల్వలు లేకుండా శుభ్రపరచడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వైద్య సిబ్బంది ఎఎన్ఎం లు, ఆశావర్కర్ల సహకారంతో ప్రతీ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని 15 మండలాల్లోని అధికారులు, మండలాల తహశీల్దారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

గిరిజన బాలికల పట్ల జిల్లా కలెక్టర్ చూపిన శ్రద్ధ అమోఘం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి కురుపాంమండలం శివ్వన్నపేట గురుకుల బాలికల పాఠ శాలలో చదువు తున్న విద్యార్థినుల పట్ల తీసుకున్న శ్రద్ధ అమోఘ మని తల్లి దండ్రులన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డిని పలువురుతల్లిదండ్రులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శివ్వన్నపేట గురుకుల అశ్రమ పాఠశాలలో ఉంటూ చదువుకుంటున్న తమ పిల్లలు దసరా సెలవులకు ఇంటికి వచ్చారని అప్పటి నుండి పచ్చ కామెర్లు, కడుపు నొప్పితో బాధపడ్డారన్నారు. అదే సమయంలో విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి రాత్రికి రాత్రి తమ ఇంటికి అంబులెన్సుని పంపి హుటాహుటిన పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారని చెప్పారు. కావలసిన మందులు, త్రాగడానికి వేడినీరు, ఆహారం, గ్లూకోస్, పళ్ళు ఇచ్చారని, నిరంతరం వైద్యులు పర్యవేక్షించాలని కలెక్టర్ డాక్టర్లను ఆదేశించా రన్నారు. కలెక్టర్ మా పిల్లలను కంటికి రెప్పలా కాపాడారని బావోద్వేగం చెందారు. సమయానికి కలెక్టర్ స్పందించకపోతే మా పిల్లల పరిస్థితి ఊహించుకుంటేనే భయం వేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికీ మాకు దేవుడేనని, ఆయన మేలు జీవితంలో మరిచిపోలేమని ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ ని కలిసిన వారిలో విద్యార్థినుల తల్లిదండ్రులు కె.రామారావు, ఎ.జయలక్ష్మి, ఎన్. మిన్నారావు, బి.అప్పలనారాయణ, జి.సావిత్రి, బి.అప్పారావు, ఆర్.మోహన్‌రావు, ఎస్.సూర్య కుమారి తదితరులు ఉన్నారు.

సూపర్ జి.ఎస్టి 2.0 బి సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు సెమినార్, పలుపోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రభుత్వం ప్రకటించిన 2.0 సూపర్ జీఎస్టిబి సూపర్ సేవింగ్స్ విద్యారంగానికి,విద్యార్థులకు సూపర్ గిఫ్ట్ అని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.కళాశాలలో బి.ఎ ,బి.కాం,బి ఎస్సి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సెమినార్, పలు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ఉన్నత విద్యా మండలి కమిషనర్ ఆదేశాల ప్రకారం అవగాహన కార్యక్రమాలతోపాటు పలు రకాల పోటీలను కూడా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జీఎస్టీ2. సంస్కరణలు వ్యవసాయ రంగంనకు ఎంతో మేలుచేసేలా ఉన్నాయని తెలిపారు.ప్రవేశపెట్టిన జీఎస్టీ - 2. పన్నుతగ్గింపుపై రైతులకు అర్థమయ్యేవిధంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ట్రాక్టర్లు, టైర్లు, విడి భాగాలు, వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, డ్రోన్ లు జీవ సంబంధమైన పురుగు మందులపై 18,12 శాతం నుండి 5 శాతం వరకు జీఎస్టీ తగ్గింపు ఉన్నట్లు తెలిపారు.ట్రాక్టర్ విడిభాగాలకు 18 శాతం నుండి 5 శాతం వరకు తగ్గింపు ఉందన్నారు. వ్యవసాయ, అనుబంధ మత్స్య , పశు సంవర్ధక తదితర రంగాలలోని తయారీకి , వాటి ఉత్పత్తులు ,ఉప ఉత్పతులలో మొత్తంగా 837 వస్తువులకు 12 శాతంనుండి 5 శాతం వరకు తగ్గింపు ఉందన్నారు. సెప్టెంబర్ 22దాటిన తర్వాత నుండి నూతన జీఎస్టీ పన్ను విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపుతో సన్న ,చిన్న కారు రైతులకు భారీ ఊరట లభిస్తుందని, తద్వారా రైతులకు కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు.జీఎస్టీ - 2.%వా% సంస్కరణల వల్ల లాభాలను , పన్ను తగ్గింపు వల్ల ధరల వ్యత్యాసం ను ప్రతి రైతులకు , సమాజంలో అన్ని వర్గాల వారికి అర్థమయ్యేలా ఈ పూర్తి స్థాయి సమాచారంతో అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులు వాడే పెన్సిల్స్, ఎరేజర్స్, బుక్స్, మ్యాప్స్ ,చాట్స్ తదితర వాటిపై జీరో జీఎస్టీ ఉండడం విద్యార్థులకు వరమన్నారు. వ్యవసాయ రైతులకు సంబంధించి టాక్స్ అన్నింటిలో 5శాతానికి తగ్గించడం ఒక వరమన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ టాక్స్ కూడా జీరో జీఎస్టీ చేయడం వరమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా అమలు చేస్తున్న 2.0 జి ఎస్టీ అన్ని వర్గాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దీనిపై అధ్యాపకులుతోపాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులను అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ లెక్చరర్ కె.రోజు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రెవిన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి

విశాలాంధ్ర - పార్వతీపురం : రెవిన్యూ సమస్యలతో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులపై జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా గతవారంలో వచ్చిన అర్జీలపై కేసుల వారీగా మరియు కేటగిరీ వారీగా పెండింగ్‌లో ఉన్న మరియు పరిష్కరించబడిన అన్ని దరఖాస్తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మ్యుటేషన్, సంబంధిత రెవెన్యూ విషయాల కోసం నిజమైన దరఖాస్తులను అక్కడికక్కడే అంగీకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని నిజమైన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చూసుకోవాలని సూచించారు.

ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలు అరికట్టాలని అధికార్లకు నిలదీయడం నేరమా..?

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున గిరిజన విద్యార్థులు పాఠశాల ప్రారంభం నుంచి ఏదో ఒక మండలంలో ఉన్న పాఠశాలలో మృత్యువాత పడుతూనే ఉన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు చదువు కోవాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్న తరుణంలో... ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలు అరికట్టాలని అధికార్లకు గిరిజన సంఘాల నేతలనిలదీయడం నేరమా..? ,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్స్ నియమించాలని అధికార్లకు గిరిజన సంఘాల నేతలు నిలదీస్తే అక్రమ కేసులా..? అని అక్రమ కేసులు నమోదు కాబడ్డ గిరిజన సంఘల నేతలు కూడా రాధాక్రిష్ణ, పాలక్ లక్కు, ఎల్ సుందర్ రావు తో పాటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు పాడేరు ప్రథమ కోర్టు మేజిస్ట్రేట్ ముందు హాజరైన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు ప్రతి ఏటా అధికార్ల పర్యవేక్షణ నిర్లక్ష్య ధోరణి వల్ల అనేక మంది మృత్యువాత పడుతూనే ఉన్నారు. ఎంతో మంది తల్లిదండ్రుల కడుపు కోతకు కారకులు అవుతున్నారు. ఇదంతా ప్రభుత్వ హత్యలుగానే పరిగణిస్తున్నామని, పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్స్ నియమించాలని అధికార్లకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా , స్పందించక పోవడమే ఈ మరణాలకు ప్రధాన కారణంగా భావిస్తున్నామని, పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్స్ నియమించి ఉంటే చిన్నపాటి బాగులేకుంటే బాధ్యతగా వారు సమయానికి ఆసుపత్రికి తరలించి దగ్గరుండి వైద్య సేవాలు అందించే వారని, డిప్యూటీ వార్డన్లు బాధ్యతారహితంగా వ్యహరించడం సమయానికి ఆసుపత్రికి తరలించక పోవడం, కనీసం సీరియస్ అయిందని కూడా సమయానికి తలిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడంతో వ్యాధి ముదిరి మృత్యువాత పడుతూన్నారని , దీన్ని అరికట్టాలని అధికార్లకు గిరిజన సంఘాల నేతలు గా బాధ్యతతో నిలదీస్తే అక్రమ కేసులు నమోదు చేయడం కోర్టుల చుట్టూ తిప్పించడం చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసాత్కే లేదని, సిగ్గుమాలిన ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సత్వర చర్యలు తీసుకోని ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్స్ నియమించాలని, మాపై పెట్టినా అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.